


# దేవుని చిత్తము - GOD'S WILL

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక !**

**ఈ రోజు అనేక మంది తమ జీవితాల్లో దేవుని చిత్తాన్ని కనుగొనడానికి దైవ సేవకుల దగ్గరకు వెళ్తున్నారు .కొంత మంది సేవకులు దీనిని వ్యాపారంగా మార్చి వారి జీవితాలతో ఆడుకుంటున్నారు ఇంతకు వాక్యములో వున్న దైవ చిత్తాన్ని మనము గ్రహించి మన జీవితాలకు వాటిని అన్వయించుకోవాలి.**

***మూల వాక్యము:-***

- *Luke(లూకా సువార్త) 22:43* - తండ్రీ, యీ గిన్నె నా యొద్దనుండి (తొలగించుటకు) **నీ చిత్తమైతే తొలగించుము**; అయినను నా యిష్టముకాదు, **నీ చిత్తమే సిద్ధించునుగాక అని ప్రార్థించెను**.
- *Matthew(మత్తయి సువార్త) 26:39*- కొంత దూరము వెళ్లి, సాగిలపడి నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగి పోనిమ్ము, **అయినను నా యిష్టప్రకారము కాదు నీ చిత్తప్రకారమే కానిమ్మని ప్రార్థించెను**.

**దేవుని చిత్తం అనే సరికి అది మన ఇష్ట ప్రకారము కాదు కాకూడదు అని గ్రహించాలి . కొంతమంది వాళ్లకు ఇష్టమైతే దేవుని చిత్తం అని ,ఇష్టం లేకపోతే అది దేవుని చిత్తం కాదు అని అనుకుంటుంటారు .**

## 1. దేవుని చిత్తం ఏమిటి?

### a. *జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము: 1Thessalonians(మొదటిథెస్సలొనీకయులకు) 4:3*

**మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము.**

### b. *కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట దేవుని చిత్తము:1Thessalonians(మొదటి థెస్సలొనీకయులకు) 5:18*

**ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము.**




c. *మూర్ఖుల నోరు మూయుట దేవుని చిత్తము:1 Peter(మొదటి పేతురు) 2:15*

**ఏలయనగా మీరిట్లు యుక్తప్రవర్తన గలవారై(మేలు చేయువారై), అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయుట దేవుని చిత్తము.**

d. *బ్రతికి ఆయన పని చేయుట దేవుని చిత్తము: James(యాకోబు) 4:15*

**కనుక ప్రభువు చిత్తమైతే మనము బ్రదికియుండి ఇది అది చేతమని చెప్పుకొనవలెను.**

e. *పరిశుద్ధుల కొరకు విజ్ఞాపన చేయుట దేవుని చిత్తము:Romans(రోమీయులకు) 8:27*

మరియు హృదయములను పరిశోధించువాడు ఆత్మయొక్క మనస్సు ఏదో యెరుగును; **ఏలయనగా ఆయన దేవుని చిత్తప్రకారము పరిశుద్ధులకొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు.**

f. *ఒకనితో ఒకరు మనస్సు కలిసి యుండుట దేవుని చిత్తము:Romans(రోమీయులకు) 15:6*

**క్రీస్తుయేసు చిత్త ప్రకారము ఒకనితో నొకడు మనస్సు కలిసినవారై యుండునట్లు** ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు మీకు అనుగ్రహించును గాక.

g. *దేవుని ఇష్ట ప్రకారం చేయుట దేవుని చిత్తము:John(యోహాను సువార్త) 5:30*

నా అంతట నేనే ఏమియు చేయలేను; నేను వినునట్లుగా తీర్పు తీర్చుచున్నాను. **నన్ను పంపిన వాని చిత్తప్రకారమే చేయగోరుదును గాని నా యిష్ట ప్రకారము చేయగోరను** గనుక నా తీర్పు న్యాయమైనది.

h. *ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగియుండుటయే దేవుని చిత్తము:1 Thessalonians(మొదటి థెస్సలొనీకయులకు 4:5)*

పరిశుద్ధతయందును ఘనతయందును తన తన **ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగియుండుటయే దేవుని చిత్తము**

i. **నిత్యజీవము పొందుటయే నా తండ్రి చిత్తము**: *John యోహాను 6:41*

కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రి చిత్తము ; అంత్యదినమున నేను వానిని లేపుదును.




## 2. *దేవుని చిత్తం చేయు వారికి ఆయన ఇచ్చే అర్హతలు –బహుమానాలు:*

**a.** *సహోదరుడు, సహోదరి మరియు తల్లి గా ఎంచును:* Matthew(*మత్తయి సువార్త) 12:50*

**పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నాతల్లియు ననెను.**

**b.** *వారి మనవి ఆలకిస్తాడు:* John(*యోహాను సువార్త) 9:31*

దేవుడు పాపుల మనవి ఆలకింపడని యెరుగుదుము; **ఎవడైనను దేవభక్తుడై యుండి ఆయన చిత్తము చొప్పున జరిగించినయెడల ఆయన వాని మనవి ఆలకించును**.

**c.** *కృపావరములు పొందుకోవచ్చు- కార్య సిద్ధి జరుగును:* 1 Corinthians(*మొదటి కొరింథీయులకు) 12:11*

అయినను వీటినన్నిటిని ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచియిచ్చుచు **కార్యసిద్ధి కలుగ జేయుచున్నాడు**.

## 3. *దేవుని చిత్తం జరిగించాలంటే...,*

**a.** *ఆయన చిత్తం తెలుసుకోవాలి:* Acts(*అపొస్తలుల కార్యములు) 22:14*

**అప్పుడతడు మన పితరుల దేవుడు తన చిత్తమును తెలిసికొనుటకును**, ఆ నీతిమంతుని చూచుటకును, ఆయన నోటిమాట వినుటకును నిన్ను నియమించియున్నాడు;

**b.** ఆయన చిత్తమును *పూర్ణంగా గ్రహించాలి:* Colossians(*కొలొస్సయులకు) 1:10*

**ఆయన చిత్తమును పూర్ణముగా గ్రహించినవారునై**, ప్రతి సత్కార్యములో సఫలులగుచు, దేవుని విషయమైన జ్ఞాన మందు అభివృద్ధి పొందుచు, అన్ని విషయములలో ప్రభువును సంతోషపెట్టునట్లు,




*హెచ్చరిక:*

- *Luke(లూకా సువార్త) 12:47*

  **తన యజమానుని చిత్త మెరిగి యుండియు సిద్ధపడక, అతని చిత్తముచొప్పున జరిగింపక ఉండు దాసునికి అనేకమైన దెబ్బలు తగులును.**

- *Romans(రోమీయులకు) 9:19*

**అట్లయితే ఆయన చిత్తమును ఎదిరించిన వాడెవడు?** ఆయన ఇకను నేరము మోపనేల అని నీవు నాతో చెప్పుదువు.

**తండ్రి చిత్తము నెరవేర్చుట *యేసు క్రీస్తు వారి ఆహారము:*** ***John యోహాను 4: 34***

యేసు వారిని చూచి నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటయు, ***ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమై యున్నది.*** **సాక్షాత్తు యేసుక్రీస్తు ప్రభువే తండ్రి పని తుదముట్టించాలి లేక సంపూర్తి చేయాలి అదే నాకు ఆహారమన్నాడు .**

మరి నీ ఆహారము ఏమై వుంది ప్రియ సంఘమా...?

దేవుని పని చేస్తున్నావా ? లేక సాతాను పని చేస్తున్నావా ?

ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను. ప్రతివానికి ఇచ్చుటకు నా యొద్ద జీతమున్నది అని చెప్పారు .పని చేయకుండా నీకు జీతం ఎలా వస్తుంది .

ఒకవేళ ఇంతవరకు దేవుని పని చేయకపోతే ఈ రోజే దేవుని పని మొదలు పెట్టమని మీ చేతులు పట్టుకొని దైవసేవకునిగా నేను మిమ్ముును బ్రతిమాలుకొనుచున్నాను .పని చేసి దేవుని దగ్గర అందరు జీతం తీసుకుంటుంటే, సిగ్గుతో అందరియెదుట మౌనముగా నిలబడటం ఎంత దౌర్భాగ్యమో ఆలోచించండి .

**ఆరోగ్యములోనే కాదు ,అనారోగ్యములో కుడా మీ చేతనైనంత దేవుని పని చేయండి. ఆలాగున చేయడానికి పరిశుద్ధాత్ముడు మిమ్ములను ప్రేరేపించి బలపరచును గాక ! ఆమెన్ !**